# ద్వితీయోపదేశ కాండము 27వ అధ్యాయము

## ఏబాలు కొండమీద బలిపీఠము

27 మోషేయు ఇశ్రాయేలీయుల పెద్దలును ప్రజలతో ఇట్లనిరి – నేడు నేను మీకు విధించుచున్న ధర్మమును మీరాచరింప
వలెను. 2 మీ దేవుడైన యెహోవా మీకిచ్చుచున్న దేశమున ప్రవేశించుటకు మీరు యొర్దాను దాటు దినమున మీరు పెద్దరాళ్లను
నిలువబెట్టి వాటిమీద సున్నము పూసి 3 నీ పితరుల దేవుడైన యెహోవా నీతో చెప్పినట్లు నీవు నీ దేవుడైన యెహోవా నీకిచ్చుచున్న
పాలు తేనెలు ప్రవహించు దేశమున ప్రవేశించుటకు నీవు ఏరు దాటిన తరువాత ఈ ధర్మశాస్త్రవాక్యములన్నిటిని వాటిమీద వ్రాయవలెను.
4 మీరు ఈ యొర్దాను దాటిన తరువాత నేను నేడు మీకాజ్ఞాపించినట్లు ఈ రాళ్లను ఏబాలు కొండమీద నిలువబెట్టి వాటిమీద
సున్నము పూయవలెను. 5 అక్కడ నీ దేవుడైన యెహోవాకు బలిపీఠమును కట్టవలెను. ఆ బలిపీఠమును రాళ్లతో కట్టవలెను; వాటిమీద
ఇనుప పనిముట్టు పడకూడదు. 6 చెక్కనిరాళ్లతో నీ దేవుడైన యెహోవాకు బలిపీఠమును కట్టి దానిమీద నీ దేవుడైన యెహోవాకు
దహనబలుల నర్పింపవలెను. 7 మరియు నీవు సమాధానబలుల నర్పించి అక్కడ భోజనముచేసి నీ దేవుడైన యెహోవా సన్నిధిని
సంతోషింపవలెను. 8 ఈ విధికి సంబంధించిన వాక్యములన్నిటిని ఆ రాళ్లమీద బహు విరళముగా వ్రాయవలెను.

**Deuteronomy 27 :** ***The law to be written on stones in the promised land.*** 27:1 And Moses
with the elders of Israel commanded the people, saying, Keep all the commandments which I command you this day. 27:2 And it
shall be on the day when ye shall pass over Jordan unto the land which the LORD thy God giveth thee, that thou shalt set thee up
great stones, and plaister them with plaister: 27:3 And thou shalt write upon them all the words of this law, when thou art passed
over, that thou mayest go in unto the land which the LORD thy God giveth thee, a land that floweth with milk and honey; as the
LORD God of thy fathers hath promised thee. 27:4 Therefore it shall be when ye be gone over Jordan, *that* ye shall set up these
stones, which I command you this day, in mount Ebal, and thou shalt plaister them with plaister. 27:5 And there shalt thou build
an altar unto the LORD thy God, an altar of stones: thou shalt not lift up *any* iron *tool* upon them. 27:6 Thou shalt build the altar
of the LORD thy God of whole stones: and thou shalt offer burnt offerings thereon unto the LORD thy God: 27:7 And thou shalt
offer peace offerings, and shalt eat there, and rejoice before the LORD thy God. 27:8 And thou shalt write upon the stones all the
words of this law very plainly.

## ఏబాలుకొండమీద నుండిశాపవచనములు

9 మరియు మోషేయు యాజకులైన లేవీయులను ఇశ్రాయేలీయులందరితో ఇట్లనిరి – ఇశ్రాయేలీయులారా, మీరుఊరకొని
ఆలకించుడి. 10 నేడు మీరు మీ దేవుడైన యెహోవాకు స్వజనమైతిరి గనుక మీ దేవుడైన యెహోవా మాట విని, నేడు నేనునీకు
ఆజ్ఞాపించు ఆయన కట్టడలను ఆయన ఆజ్ఞలను గైకొనవలెను. 11 ఆ దినమందే మోషే ప్రజలకు ఆజ్ఞాపించిన దేమనగా – మీరు
యొర్దాను దాటిన తరువాత షిమ్యోను లేవి యూదా ఇశ్శాఖారు యోసేపు 12 బెన్యామీను గోత్రములవారు ప్రజలనుగూర్చి దీవెన
వచనములను పలుకుటకై గెరిజీము కొండమీద నిలువవలెను. 13 రూబేను గాదు ఆషేరు జెబూలూను దాను నఫ్తాలి గోత్రములవారు
శాపవచనములను పలుకుటకై ఏ బాలు కొండమీద నిలువవలెను. 14 అప్పుడు లేవీయులు 15 – యెహోవాకు హేయముగా శిల్పి
చేతులతో మలిచిన విగ్రహమునేగాని పోతవిగ్రహమునేగాని చేసి చాటున నుంచువాడు శాపగ్రస్తుడని యెలుగెత్తి ఇశ్రాయేలీయు
లందరితోను చెప్పగా ఆమెన్ అనవలెను. 16 – తన తండ్రినైనను తన తల్లినైనను నిర్లక్ష్యము చేయువాడు శాపగ్రస్తుడని చెప్పగా
ప్రజలందరు ఆమెన్ అనవలెను. 17 – తన పొరుగువాని సరిహద్దురాయిన తీసివేయువాడు శాపగ్రస్తుడని చెప్పగా ప్రజలందరు –
ఆమెన్ అనవలెను. 18 – గ్రుడ్డివాని త్రోవను తప్పించువాడు శాపగ్రస్తుడని చెప్పగా ప్రజలందరు ఆమెన్ అనవలెను. 19 –పరదేశికేగాని
తండ్రిలేనివానికేగాని విధవరాలికేగాని న్యాయము తప్పి తీర్పు తీర్చువాడు శాపగ్రస్తుడని చెప్పగా ప్రజలందరు ఆమేన్ అనవలెను.
20 – తన తండ్రి భార్యతో శయనించువాడు తన తండ్రి కోకను విప్పినవాడు గనుక వాడు శాపగ్రస్తుడని చెప్పగా ప్రజలందరు ఆమేన్
అనవలెను. 21 ఏ జంతువుతోనైనను శయనించువాడు శాపగ్రస్తుడని చెప్పగా ప్రజలందరు ఆమేన్ అనవలెను. 22–తన సహోదరితో,
అనగా తన తండ్రి కుమార్తెతోగాని తన తల్లి కుమార్తెతోగాని శయనించువాడు శాపగ్రస్తుడని చెప్పగా ప్రజలందరు – ఆమేన్ అనవలెను.
23 – తన అత్తతో శయనించువాడు శాపగ్రస్తుడని చెప్పగా ప్రజలందరు – ఆమేన్ అనవలెను. 24– చాటున తన పొరుగువానిని కొట్టు
వాడు శాపగ్రస్తుడని చెప్పగా ప్రజలందరు – ఆమేన్ అనవలెను. 25 – నిర్దోషికి ప్రాణహాని చేయుటకు లంచము పుచ్చుకొనువాడు
శాపగ్రస్తుడని చెప్పగా ప్రజలందరు – ఆమేన్ అనవలెను. 26 – ఈ విధికి సంబంధించిన వాక్యములను గైకొనకపోవుటవలన వాటిని
స్థిరపరచనివాడు శాపగ్రస్తుడని చెప్పగా ప్రజలందరు – ఆమేన్ అనవలెను.

***The curses to be pronounced on mount Ebal.*** 27:9 And Moses and the priests the Levites spake unto all Israel, saying, Take heed, and hearken, O Israel; this day thou art become the people of the LORD thy God. 27:10 Thou shalt therefore obey the voice of the LORD thy God, and do his commandments and his statutes, which I command thee this day. 27:11 And Moses charged the people the same day, saying, 27:12 These shall stand upon mount Gerizim to bless the people, when ye are come over Jordan; Simeon, and Levi, and Judah, and Issachar, and Joseph, and Benjamin: 27:13 And these shall stand upon mount Ebal to curse; Reuben, Gad, and Asher, and Zebulun, Dan, and Naphtali. 27:14 And the Levites shall speak, and say unto all the men of Israel with a loud voice, 27:15 Cursed *be* the man that maketh *any* graven or molten image, an abomination unto the LORD, the work of the hands of the craftsman, and putteth *it* in *a* secret *place.* And all the people shall answer and say, Amen. 27:16 Cursed *be* he that setteth light by his father or his mother. And all the people shall say, Amen. 27:17 Cursed *be* he that removeth his neighbour's landmark. And all the people shall say, Amen. 27:18 Cursed *be* he that maketh the blind to wander out of the way. And all the people shall say, Amen. 27:19 Cursed *be* he that perverteth the judgment of the stranger, fatherless, and widow. And all the people shall say, Amen. 27:20 Cursed *be* he that lieth with his father's wife; because he uncovereth his father's skirt. And all the people shall say, Amen. 27:21 Cursed *be* he that lieth with any manner of beast. And all the people shall say, Amen. 27:22 Cursed *be* he that lieth with his sister, the daughter of his father, or the daughter of his mother. And all the people shall say, Amen. 27:23 Cursed *be* he that lieth with his mother in law. And all the people shall say, Amen. 27:24 Cursed *be* he that smiteth his neighbour secretly. And all the people shall say, Amen. 27:25 Cursed *be* he that taketh reward to slay an innocent person. And all the people shall say, Amen. 27:26 Cursed *be* he that confirmeth not *all* the words of this law to do them. And all the people shall say, Amen.